RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 250 పేజీలు - 08 శనివారం 02 ఆగస్టు 2025

## కవిత దీక్షకు పోలీసుల అనుమతి నిరాకరణ



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్ట్ 01:** కవిత 72 గంటల దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు- ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో కవిత హైకోర్టును ఆశ్రయించనున్నట్లు- సమాచారం. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 01** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా మిగతా2లో...

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

## ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 01:** ఎన్నికల సం ఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సం ఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలు న్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను మిగతా2లో...





## స్వతంత్ర సంగ్రామ కాలంలో పత్రికలు కృషి గొప్పది

- కానీ నేడు పాత్రికేయ రంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్న వింత పోకడలు
- నిబద్ధత కలిగిన జర్నలిస్టులు ఈ వింత పోకడలపై సదస్సులు నిర్వహించాలి
- నిజమైన జర్నలిస్టులు ఎవరన్నది నిర్వచనం చెప్పాల్సిన అవసరం ఉంది
- సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక 10వ వార్షికోత్సవం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్ట్ 01:** స్వతంత్ర సంగ్రామ కాలంలో దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపి అందరినీ ఒక వేదికపైకి తేవడంలో పత్రికలు అపారమైన కృషి చేశాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి ఇప్పుడు కొన్ని వింత పోకడలు పాత్రికేయ రంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నవ తెలంగాణ దినపత్రిక 10 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి స్ఫూర్తినిచ్చే పత్రికా సంస్థలు కొన్ని మాత్రమే ఉంటాయని, అలాంటి కోవలో నవ తెలంగాణ ఒకటని ఈ సందర్భంగా అభినందించారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోని పత్రికలు ప్రజల పక్షాన నిలబడి చైతన్యం చేయడంలో విశేష కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలబడ్డాయన్నారు ఆనాటి సాయుధ రైతాంగ పోరా టంతో పాటు బాల్య వివాహాలు, కులాల మధ్య అంతరాలు, జోగినీ వ్యవస్థ, వంటి సమాజంలోని అనేక రుగ్మతలపై ప్రజలను చైతన్యం చేశాయన్నారు. చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించడంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడిచే పత్రికల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఇప్పుడు పాత్రికేయ రంగంలో కొన్ని వింత పోకడలు వచ్చాయని, తమ సంపాదనను కాపాడుకోవ డానికి, వారిని ప్రశ్నిస్తున్న వారి పట్ల అసహ్యకర భాషను ఉపయోగించి ప్రత్యర్థుల ప్రతిష్టను దెబ్బతీయడానికి కొన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మీడియా సంస్థలు రావడం వల్ల జర్నలిస్టు అనే పదానికి అర్థం వెతుక్కోవలసిన దుస్థితి తలెత్తిందన్నారు. జర్నలిస్టు ముసుగులో రాజకీయ పార్టీల కోసం ముందుకొస్తున్న వారిపట్ల సమాజం నిశితంగా గమనించాలన్నారు. అలాంటి వారు వేరన్న విషయాన్ని అసలు సిసలైన మిగతా2లో...

## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 01:** 2023 స.రానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచు కోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' మిగతా2లో...

## సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత








## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు


రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు




## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా..?
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్ట్ 01:** సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మిగతా2లో...

## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

- మొదటి యూనిట్
- గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగావాట్ల సామర్థ్యం
- కలిగిన యూనిట్ ప్రారంభం




## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు



# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

# సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్1:** కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారులు అందచేశారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ పాటిల్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కమిటీ-ని నియమించింది. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా నియమిస్తూ ఏర్పాటు- చేసిన ఈ కమిటీ- ఈ నెల 4న నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనుంది.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు



**తొలి అక్షరం/వికారాబాద్,ఆగస్ట్1:** బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 01:** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు.

# స్వతంత్ర సంగ్రామ కాలంలో పత్రికలు కృషి గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

జర్నలిస్టులు ప్రజలకు తెలియజేయా ల్సిన అవసరం ఉందన్నారు. నిబద్ధత కలిగిన జర్నలి స్టులు ఈ వింత పోకడలపై సదస్సులు నిర్వహించి నిజమైన జర్నలిస్టులు ఎవరన్నది నిర్వచనం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీల నేతలు చేస్తున్న ప్రకటనల పట్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతున్న క్రమంలో జర్నలిస్టు కూడా అదే దారిలో వేగంగా పరుగెత్తుతున్నారని అన్నారు. నిజమైన జర్నలిస్టులకు, ఆ ముసుగులో వస్తున్న వారికి మధ్య ఒక లక్ష్మణ రేఖను గీయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పని జరక్కపోతే పత్రికలకే కాదు, దేశ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. జర్నలిస్టుల ముసుగు తొడుక్కుని విద్రోహ చర్యలకు పాల్పడిన సంగతి ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కొందరిని అరెస్టు చేసిన ఘటనల్లో వెలుగులోకి వచ్చాయన్నారు. సామాజిక స్థితిగతులను అర్థం చేసుకోవడం, సంక్షేమ పథకాల్లో లోటు పాట్లను సరిదిద్దుకోవడంతో పాటు పరిపాలనలో పట్టు సాధించాలంటే పత్రికల్లో విశ్లేషణాత్మక కథనాలు ఎంతో అవసరం అన్నారు. తప్పులు జరక్కుండా పరిపాలన అందించాలన్న ఉద్దేశంతో అలాంటి వాటిని నేనెప్పుడూ గమనిస్తూనే ఉంటానని అన్నారు. అబద్దాల పునాదులపైన రాజకీయ భవిష్యత్తును నిర్మించుకుంటే అది ఏదో ఒకరోజు కూలుతుందని విశ్వసించే వాడినని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, నవ తెలంగాణ సాహితీ సంస్థ ఇంచార్జి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్, పత్రిక సంపాదకులు రాంపల్లి రమేష్ తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది.జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాల నటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్క రించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకే తిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపా రు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్ ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

## ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

## రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 01:** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ-ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.



# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం

**తొలి అక్షరం/నల్లగొండ,ఆగస్ట్1:** నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అంకితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.



# కుమ్మర్లు రాజకీయాల్లో ముందుండాలి: దరిపల్లి ప్రవీణ్ కుమార్



తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 1:కుమ్మర్లో రాజకీయంగా చైతన్యం ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లక్కారం పరిధిలో గల జయశ్రీ ఫంక్షన్ హాల్ లో మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుమ్మర్ల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అడ్అక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ గా సిలివేరు శ్రీనివాస్ ను, కో-కన్వీనర్ గా సిలువేరు వెంకటేష్ , తాడూరి వెంకటేష్ ను , సభ్యులుగా తిగుళ్ల నరసింహ, కోర్పూరి లింగయ్య, బొడ్డుపల్లి మల్లేష్, పోలేపల్లి ముత్యాలు, సిలివేరు నరేష్, రాదరపు జంగయ్యలను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, కుమ్మర్లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, కుమ్మరి కులవృత్తి చేసుకునే వారికి ఉచితంగా మట్టిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, జిల్లా కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, మాజీ ఉప సర

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్నారంకి డీఈవో ఆకస్మిక సందర్శన

● బొబ్బిలి.బుచ్చిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నారం




తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 1: రామన్నపేట మండలం ఎన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించినారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి అనంతరం 10వ తరగతి భౌతిక శాస్త్ర బోధన ను 7వ తరగతి గణితశాస్త్ర బోధన ను పరిక్షించారు. 15 మంది విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు భాష లలో గణితశాస్త్రం ను చదివించి, లెక్కలు చేయించినారు. 66% విద్యార్థులు స్పష్టముగా చదివారు, లెక్కలు చేసారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది అని తెలిపారు. ఎల్ఐపి ప్రశ్న పత్రాలను, టీచింగ్ డైరీ లను పరీక్షించుట జరిగింది

# యువత వ్యసనాలకు బానిస కావొద్దు: ఏసీపీ చౌటుప్పల్ పి. మధుసూదన్ రెడ్డి




తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 1: రాచకొండ సిపి ఆదేశాను సారం 01.08.2025 రోజు సాయంత్రం సమయంలో బోగారం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరలగురించి, లోన్ యాప్ గురించి, బెట్టింగ్ యాప్ గురించి, ఓటిపి ఫ్రాడ్ నేరలగురించి డ్రగ్స్ గురించి, గంజాయి గురించి పేకాట గురించి అవగాహనా కల్పించి ప్రజలు, యువత వీటి బారిన పడి కష్ట పడి సంపాదించినా డబ్బులను పోగొట్టు కుంటున్నారని యువత చెడి పోతున్నారని వీటి జోలికి పడకుండా జాగ్రతగా ఉండాలని సూచించారు. పైన తెలిపిన నేరాలకు ఎవరైనా పాల్పడినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తిసుకోనబడునని సూచించారు. ఇట్టి కార్యక్రమం లో చౌటుప్పల్ ఏసిపి పి. మదుసూదన్ రెడ్డి, రామన్నపేట్ సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, రామన్నపేట్ ఎస్సై డి.నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# రాచకొండ లక్ష్మీ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 1: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చెందిన కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు తల్లి రాచకొండ లక్ష్మి అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లవుడియా తిరుమల్, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ సోషల్ మీడియా నెక్కొండ మండల ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీష -రాము, బత్తుల సుబ్బారెడ్డి రామాలయం కమిటీ డైరెక్టర్ కొత్తకొండ గణేష్, వనం ఏకాంతం ఈదునూరి ప్రభాకర్ తాల్లపెల్లి చెన్నకేశవులు, తాల్లపెల్లి భాస్కర్ మిట్టు,తిరునాళ్ ,భూక్యా రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూరుగు నరేష్, మోటెం కిట్టు చిన్నూరి కార్తీక్, తదితరులు మృతదేహానికి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అంటే మనమంతా ఐక్యంగా ఉండాలి

● శాలివాహన కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా దరిపల్లి ప్రవీణ్ కుమార్ శాలివాహన కన్వీనర్




తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 1: కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. వీరితోపాటు కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి సంస్థాన్ నారాయణపురం మండలం నూతన కమిటీ అన్ని గ్రామాల ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థాన్ నారాయణపురం కన్వీనర్ గా చిలువేరు శంకర్, కో కన్వీనర్లుగా చిలివేరు సైదులు ఖమ్మంపాటి లక్ష్మణ్, సభ్యులుగా మురుగంటి శ్రీనివాసులు, చిలివేరు యాదయ్య, గుడ్డపల్లి సత్యనారాయణ, చిలువేరు చిన్నస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు మండల కమిటీ మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నూతన కమిటి సమావేశంలో సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి డిసిఎం ఆంజనేయులు, సత్యనారాయణ, నమస్తే నారాయణపురం టౌన్ కుమ్మరి సంఘం ప్రెసిడెంట్ సిలివేరు నరసింహ, మరియు సభ్యులు తెలంగాణ బిక్షం చిలువేరు నారాయణ చిలువేరు వెంకటేశం చిలివేరు నరసింహ చిలివేరు అంజయ్య చిలువేరు సోమయ్య మురిదొడ్డి శ్రీను కొట్లూరి నవీన్ చిలువేరు శంకర్ చిలువేరు జంగయ్య రమేష్ చిలివేరు బిక్షమయ్య చిలువేరు రమేష్, మంచాల యాదయ్య చిలువేరు జంగయ్య చిలివేరు శ్రీశైలం చిలివేరు కృష్ణయ్య చిలువేరు అంజయ్య చిలివేరి వెంకటేష్ చిలివేరు అంజయ్య చిలువేరు పెద్దయ్య బొడ్డుపల్లి లక్ష్మయ్య చిలివేరి కృష్ణయ్య చిలువేరు పెంటయ్య గుడిపల్లి సత్యనారాయణ చిలివేరు గాలయ్య కొట్లూరి లక్ష్మయ్య చిదివేరు లింగయ్య తోపాటు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం

● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 35 లక్షల 28వేల రూపాయల చెక్కుల పంపిణీ



తొలి అక్షరం/ఫరూఖ్ నగర్,ఆగస్టు01: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నియోజకవర్గానికి చెందిన 62 మంది లబ్ధిదారులకు మంజూరైన35 లక్షల 28 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన సంద సత్యనారాయణ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీలకు అతీతంగా అందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అందరినీ సమానంగా చూసే కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు తన వంతు సహాయం చేస్తానని సంద సత్యనారాయణ ఎంఎల్ఏ శంకరన్న కి కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయికల్ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, బంగ్లకాడి శ్రీనివాస్, సంద నరసింహ తదితరులు పాల్గొన్నారు.ద

# ఆటో ర్యాలీని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు

● నవత ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి




తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 1: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా నెక్కొండ పట్టణం లో నవత ఆటో యూనియన్ వారు నిర్వహించిన ఆటో ర్యాలీ ని ప్రారంభించిన,టీపీసీసీ సభ్యులు (నవత ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు) సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, ఈ కార్యక్రమం లో నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఎం మహేందర్,ఆటో యూనియన్ అధ్యక్షులు మోడెం సురేష్,డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండలకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్ చౌహాన్ ,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి లావుడ్యా రమేష్ శ్రీరంగం శీను. పెండ్యాల రాజు. ఉ ల్లేరావ్ ప్రభాకర్. ఓగ్గుల ప్రభాకర్. ఈదునూరి రామచంద్ర. బానోతు బద్రు. పొదిలా సుభాష్.తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవత ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నెక్కొండ ఆటో కార్మికులకు వారి సొంత డబ్బులతో ఇన్సూరెన్స్ చేపిస్తా అని, హామీ ఇవ్వడం జరిగింది. కార్మికులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# డ్రైనేజి వేవస్త లేక రోడ్ పైనే మురుగు నీరు



తొలి అక్షరం/ వలిగొండ జులై 1: వలిగొండలోని మలపల్లి గ్రామంలో మురుగు నీరు రోడ్ పైన ప్రవహిస్తోంది. గ్రామంలో ఉన్న వార్డు సబ్యులు. వాహన దారులు రోడ్ పైన పోవడం వలన వర్షం మరియు డ్రైనేజి నీళ్లు రోడ్ పైన నిలుస్తున్నాయి పైపులు లైను వేసి బయటికి వెళ్లే విధంగా చేయాలని మల్ల పెల్లి వాస్తవ్యులు కోరుచున్నారు గ్రామ అధికారులు పంచాయతీ సెక్రెటరీ మాజీ సర్పంచ్ స్పందించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు వర్షాకాలం వలన దోమలు ఈగలు వచ్చి జ్వరాలు ఇతర రోగాలు వస్తాయని ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 1: రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగినదిఅధ్యక్షునిగా నోముల స్వామిఉపాధ్యక్షులుగా కోయగురి బాలకృష్ణకార్యదర్శి గా పెద్ది వెంకన్న ఎన్నిక ఎన్నికల అధికారిగా కోయగూర బిక్షం వ్యవహరించగాకమిటీ సభ్యులు వీరికి అభినందనలు తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి నరసింహ నాగటి శంకరయ్య చింతకుంట్ల యాదయ్య మస్కు కిష్టయ్య నాగటి యాదయ్య దొడ్డి నరసింహ నాగటి సంజీవనాగటి మారయ్య నాగటి యాదగిరి నోముల యాదగిరి ముత్యాల శివ చిప్పలపల్లి రమేష్ చిప్పలపల్లి రవీందర్ బాబు చిప్పలపల్లి రాములు ముత్యాల శివ నకిరే కంటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నేతలు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఆగస్టు 01: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పీఎస్ గార్డెన్లో కోరే వెంకటయ్య మనవరాలు సాయి అనుష్క పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైఎస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బల ఇంద్రరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి, బీజేవైఎం నాయకులు పైల ప్రశాంత్, మజ్జిగ నరేష్, లోడి మహేష్, తదితరులు పాల్గొనీ అనుష్కను ఆశీర్వదించారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐని సన్మానించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ ఎస్ లింగయ్యని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మర్యాద పూర్వంగా కలిసి శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండపల్లి అబ్బసాయిలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అజీముద్దీన్, బిసి నాయకులు కొమ్మరాజుల శీను, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే సహించేదే లేదు

### - బంజరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్ర రాజు



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 1:** వరంగల్ జిల్లా నెక్కొండమండలం బంజారుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్ర రాజు ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు బోడ రమేష్ బాబు అనే వ్యక్తి ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. అతడు కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అతడిని పార్టీ నుండి సస్పెండ్ చేసి,ఈ యొక్క సస్పెండ్ కాపీ ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కి ఇవ్వడం జరిగింది. జనగాం వెంకటేశ్వర్లు, భూక్య తిరణాలు, బంజరపల్లి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పొన్నాల స్వామి, తడుగుల సాంబరాజు ,భూక్యా మీట్టు, రమేష్, బోడ వెంకటరామ్,భాస్కర్, గణేష్,సాగర్,ఎండీ సర్వర్ పాల్గొన్నారు.

## మోటకొండూర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అశోక్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన డి అశోక్ కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,జనతా టీవీ రిపోర్టర్ మహమ్మద్ షానూర్ బాబా.

## బానోత్ బిచ్చ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నెక్కొండ తండా మాజీ ఉప సర్పంచ్ బానోత్ రవి, తండ్రి బాణోత్ బిచ్యా అనారోగ్యంతో మరణించగా, మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లవుడియా తిరుమల్,మాదాటి శ్రీనివాస్, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,సోషల్ మీడియా నెక్కొండ మండల ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి, గోపి నాయక్, బానోత్ శ్రీకాంత్,బోడ ప్రవీణ్, జీవన్, తల్లపెల్లి చెన్నకేశవులు,వనం ఏకాంతం ఈదునూరి తదితరులు మృతదేహానికి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మండల సమాఖ్య నూతన ఏపీఎంగా నర్సింహ్మా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల సమాఖ్య నూతన ఏపీఎంగా జి నర్సింహ్మా శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇంతకు ముందు రాజాపేట మండలంలో విధులు నిర్వహించడం జరిగింది అని సాధారణ బదిలీలో భాగంగా నిర్వహించిన కౌన్సిలింగ్లో ఆత్మకూరు(ఎం)మండల సమాఖ్య కు ఏపీఎంగా రావడం జరిగింది అన్నారు.ఇక్కడ ఏపీఎంగా పని చేసిన కే పక్కీరయ్య మోత్కూర్ మండల సమాఖ్య ఏపీఎంగా బదిలీ కావడం జరిగింది.ఈసందర్భంగా ఉబయులకు పదవి స్వీకారం మరియు పదవినుంచి బదిలీపై వేళ్ళు చున్న ఏపీఎంలకు ఆహ్వాన మరియు విడుకోలు శుభాకాంక్షలు సీసీలు మరియు వీబీకేలు తెలియజేసారు.

# పర్యావరణ పరిరక్షణకు ఏఐఎస్ఎఫ్ ముందడుగు

- ఒక మనిషికి ఒక చెట్టు" నినాదంతో ఏఐఎస్ఎఫ్ కార్యక్రమం
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక కార్యక్రమం



**తొలి అక్షరం/జిల్లెడ్ చౌదరిగూడ, ఆగస్టు 01:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి తోడ్పడేలా కృషి చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పిలుపునిస్తూ జిల్లేడు మండల కేంద్రంలోని చౌదరిగూడ ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం చెట్టు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణను ఆకుపచ్చగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశ్యంతో వివిధ జాతుల మొక్కలు నాటబడ్డాయి. ప్రతి ఒక్కరిలో పర్యావరణ స్ఫూర్తిని రగిలించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ ...ప్రతీ మనిషి బాధ్యతగా కనీసం ఒక చెట్టు నాటి దాన్ని పరిరక్షించాలన్నారు. కాలుష్యానికి చెక్ పెట్టేందుకు వృక్షాలు ప్రధాన ఆయుధమని, ప్రకృతి సమతుల్యత కోసం చెట్లు అనివార్యమని చెప్పారు. ఇది ఒకరోజు కార్యక్రమంగా కాకుండా, ప్రతి ఏడాది వర్షాకాలంలో నిరంతరంగా కొనసాగించాలని ఉపాధ్యాయులు ఏఐఎస్ఎఫ్ నేతలు పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత అలాగే ఉపాధ్యాయులు మాట్లాడుతూ...విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని,చెట్టును నాటడమే కాకుండా దాన్ని పరిరక్షించే బాధ్యతను కూడా వారు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులే ఎప్పటికప్పుడు మొక్కలను పర్యవేక్షణ చేస్తూ వాటి ఎదుగుదలపై నిత్యం శ్రద్ధ వహించాలని సూచించారు. ఒక మనిషికి ఒక చెట్టు అనే నినాదాన్ని శబ్దింపజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, టీచర్స్, సుశీల, శిరీష, స్వప్న, పార్వతి, వాణి,కళ్యాణి, భానుచంద్రిక, శంకర్ గౌడ్, కుషాల్, శ్రీనివాస్, నరేందర్, సాయి తదితర ఉపాధ్యాయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లెడ్ చౌదరిగుడా మండల నాయకులు శివ, జాకీర్, అల్తాఫ్, చంద్రశేఖర్,విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** ప్రజా ఉద్యమాల నిర్మాత కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి,దూపటి వెంకటేష్,సిపిఎం మండల కార్యదర్శి, మొరిగాడి చంద్ర శేఖర్,మంగ నర్సింహులు సిపిఎం సీనియర్ నాయకులు శుక్రవారం రోజున ఆలేరు మండల సీపీఎం పార్టీ ఆద్వర్యంలో సీపీఎం సీనియర్ నాయకులు కాచం కృష్ణ మూర్తి 19వ వర్ధంతి సందర్భంగా ఆలేరు మండల కేంద్రంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ , మొరిగాడి చంద్ర శేఖర్, మంగ నర్సింహులులు మాట్లాడుతూ కృష్ణమూర్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని,తెలంగాణ ప్రాంతంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొరల అఘాయిత్యాలకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి పోరాటాలు నిర్మించిన వ్యక్తి కృష్ణమూర్తి అని అన్నారు. ఈ ప్రాంతంలో దొరలు వ్యవసాయ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న తరుణంలో, దొరలకు వ్యతిరేకంగా నిలబడి వ్యవసాయ కార్మికుల కూలీలు పెంచాలని కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమాలు నిర్మించారని అన్నారు. నిరంతరం ప్రజల కోసం సమాజంలో అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోరే వ్యక్తులుగా బతికి ఉన్నంతకాలం ఎర్రజెండా నీడలో కార్మికులు కర్షకులు పేదలను ఐక్యం చేసి అనేక భూ పోరాటాలు నిర్మించి సిపిఎం పార్టీ నాయకత్వంలో పేదలకు భూములు పంచిన చరిత్ర వారిదని అన్నారు. వారి పోరాట స్ఫూర్తితో సమాజంలో దోపిడీకి గురవుతున్న అణగారిన వర్గాల కొరకు, దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసం సీపీఎం శ్రేణులు ,అభిమానులు పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్యరాజయ్య ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్ల మాస తులసయ్య, వడ్డే మాను బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, మొరిగాడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక ఆఫర్ - ఫ్రీడమ్ ప్లాన్ రూ.1

- ఎం గురువయ్య డివిజన్ ఇంజనీరింగ్ బిఎస్ఎన్ఎల్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, బిఎస్ఎన్ఎల్ మొబైల్ వినియోగదారుల కోసం ప్రత్యేకమైన "ఫ్రీడమ్ ప్లాన్" ను ప్రారంభించిందని. ఈ ఆఫర్ ఆగస్టు 1 నుండి ఆగస్టు 31, 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని బిఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీరింగ్ ఎం గురువయ్య తెలిపారు. శుక్రవారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలో మెగా మెలను ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడారు.ఈ ప్లాన్ ధర కేవలం రూ.1 మాత్రమే. ఇది 30 రోజుల పాటు చెల్లుబాటు అవుతుందని,ప్లాన్తో మీరు పొందగల లాభాలను వివరించారు. అన్ని నెట్వర్క్లకు అపరిమిత ఫ్రీ కాల్స్ ప్రతిరోజూ 2జీబీ డేటా (ఆ తరువాత 40 కె బి బి ఎస్ వేగం)రోజుకి 100 ఎస్ఎంఎస్ లు ఉచితం అన్నారు. ఈ ఆఫర్ కొత్త ప్రీపెయిడ్ కనెక్షన్ తీసుకునేవారికి మరియు పోర్టబులిటీ(ఎం.ఎన్.పి) ద్వారా బిఎస్ఎన్ఎల్ లోకి మారే వారికే అందుబాటులో ఉంటుంది.అదనంగా, సిమ్ కార్డు ఉచితంగా ఇవ్వబడుతుందని ఇట్లాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల మరి జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలొ మధుకర్ ఎస్ డి ఈ, జి రమేష్ జె టీ ఓ ఎఫ్ ఈ ఎం, పి. కిష్టయ్య, గోపాల్ టి టి, ఎంపీ భాస్కర్, రమణమ్మ, బి. నర్సింహ ఏ టి టి, బి ఎన్ జి సిబ్బంది, ఫ్రాంచైజీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## మల్లాపురం గ్రామానికి కూడా జిల్లా కలెక్టర్ రావాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గొర్రెల మేకల జీవాలకు నీలా నాలుక మూతి వాపు టీకా బ్లూ టాంగ్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ప్రభుత్వ పశు వైద్య అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పలు గ్రామాలలోకి వెళ్లి పరిశీలించడం జరుగుతుంది అలాగే మా గ్రామానికి కూడా రావాలని నాలుగు ఐదు గ్రామాలకు మల్లాపురం పశు వైద్యశాల కేంద్రంగా ఉంది మా గొర్రెల మేకల పెంపకదారుల సంగం అధ్యక్షులు మరణించి 7 సంవత్సరాలు గడిచిపోయింది. అప్పటి నుంచి వైద్యశాల డాక్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. మాకు సమస్యలు వస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి చెప్పే నాధుడే లేకపోయాడు. గత ప్రభుత్వాలు మా సొసైటీ గొర్రెల మేకల పెంపక దారుల సంఘంకు 4 ఎకరాల భూమి కొనుగోలు చేసుకుని గొర్రెల దొడ్డులకు మరియు మేతకు ఉపయోగించుకోవాల్సిందిగా నాటి ప్రభుత్వాలు ఇస్తే అప్పటి అధ్యక్షులు అట్టి భూమిని అమ్ముకొని స్కాం చేశాడు. అట్టి భూమిని మీరు దర్యాప్తు చేసి మా గొర్రె కాపర్లకు అప్పగించవలసిందిగా మేం డిమాండ్ చేస్తా ఉన్నాం. మరియు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపర్లకు పెన్షన్ మరియు అన్ని కుల సంఘాలు లాగా మా గొర్రెల కాపరులకు గుర్తింపు కార్డు మరియు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కల్పించవలసిందిగా కోరుచున్నాము పలు సమస్యలు మీరు మా గ్రామానికి వస్తే మా గొర్రె కాపరులం మీ దృష్టికి తీసుకు వస్తామని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కర్రె చంద్రశేఖర్, మోటే శేఖర్, కర్రె మధుపందు మోటె అంజయ్య, కర్రే రాములు, జట్ట వెంకటయ్య కర్రె బిక్షపతి, మోటే శ్రీశైలం, కర్రె బీరప్ప, కర్రె రాజశేఖర్, కర్రె పుల్లోల సిద్ధులు, మోటే వెంకటయ్య, గుల్లేని మల్లయ్య, కర్రే స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 13 న చేయూత పెన్షన్ దారుల చలో హైదరాబాద్ను జయప్రదం చేయండి

- ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ దారుల గ్రామ చైతన్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశంకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి,చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 2007 నుండి మనవీయ కోణంలో పెన్షన్ పెంపు కోసం ఉద్యమాలు నిర్మించి ఫలితాలు రాబట్టడం జరిగిందని దశల వారీగా వి ఎచ్ పి యస్ ఎమ్మార్పియస్ చేసిన పోరాటాల తోనే పాలక వర్గాలు పెన్షన్లు పెంచడం జరిగిందని ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్ బీ స్టేడియంలో చేయూత పెన్షన్ దారుల గర్జన వి ఎచ్ పి యస్, ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని పెన్షన్లు పెంపు కోసం చేయూత పెన్షన్ దారులు గ్రామ గ్రామాన స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పియస్ నాయకులు కందుల స్వామి మాదిగ, వికలాంగుల, వృద్దాప్య, వితంతువులు,ఒంటరి మహిళల, గీత కార్మిక, చేనేత కార్మిక, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి నాయకులు ఎడ్ల ప్రతాప్ రెడ్డి, పల్లపు ఉమ, లోడి అండమ్మ, నోముల లక్ష్మీ నర్సయ్య గౌడ్, దాచ భిక్షపతి పద్మ శాలి,కందుల యాదగిరి, కోరుటూరి లక్ష్మీ నర్సమ్మ, మల్లమ్మ, పద్దం పోషయ్య, దంతురి అంజమ్మ, తూర్పటి ఎల్లయ్య, తూర్పటి అగ్గి రామయ్య, కందుల అబ్బ సాయిలు,తూర్పటి రేణుక, తూర్పటి రాజేశ్వరి,నర్సమ్మ, కందుల యాదగిరి, కందుల పెద్ద చంద్రయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా

- పీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** గౌడ కులస్తుల సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక అతిథి గృహంలో ఆలేరు మండలంలోని అన్ని గ్రామాల గౌడ కుల సంఘాలు కలిసి పీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ కు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముందుగా గౌడ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కళ్ళు గీత వృత్తి ఆధారపడి జీవిస్తున్నటువంటి పది లక్షల కార్మికులకు గీతా కార్మికులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ గౌడ సమస్యలను గౌడ మంత్రికి,సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు. గౌడ కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటూ, మరణించిన గీతా కార్మికులకు 12 కోట్ల 10 లక్షల రూపాయల బకాయి ఎక్స్గ్రేషియను వారి కుటుంబాలకు అందేటట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.గ్రామాలలో కాటమయ్య రక్షణ కిట్లు అందకపోవడం వల్ల గీతా కార్మికులకు తరచూ ప్రమాదాలకు బలిగొంటున్నారు. అలాంటి వారి కుటుంబాలకు, వారి పిల్లల చదువులకు భీమా సౌకర్యం కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్తాన్నారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకుల, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మోరిగాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ పల్లె శ్రీనివాస్ గౌడ్ కి రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి రావడం మా గౌడ కులస్తులందరికి హర్షనీయం.గీతా కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కారంచడం కోసం ముందుగా నిలబడి అందరికీ సహాయ సహకారాలు అందించాలని,అలాగే గత ప్రభుత్వాలు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చారు. అం దులో మద్యం దుకాణాలలో 15% రిజర్వేషన్ కల్పిస్తున్న ఫలాలు గీతా కార్మికులకు అందడం లేదు. అవి పోటీ ఉండడం వల్ల మళ్ళీ లిక్కర్ మాఫియాకే చెందుతున్నయి. కావున పూర్తి రిజర్వేషన్లు పోటీ లేకుండా మండల సొసైటీలకు ఇచ్చినట్లయితే వారి ఫలాలు కుటుంబాలకు అందుతుంది అన్నారు.

## గౌడ జనా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో
# గీత కార్మికుడి కుటుంబానికి పరామర్శ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు గొడిశేల శ్రీరాములు అకాల మరణం చెందగా గౌడ జన హక్కుల పోరాట సమితి ( మోకుదెబ్బ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుల్లపెల్లి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాద కరమైన గీత వృత్తిలో నిత్యం అనేక మంది గీత కార్మికులు మృత్యువాత పడుతున్నారు అని, వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అనేక ఇబ్బందులు పడుతున్నాయని, ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి భద్రతకు సంబంధించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన గీత కార్మికుడు శ్రీరాములు కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూడల లక్ష్మణ్ గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, దూడల వీరస్వామి గౌడ్, మొరిగాడి ఉప్పలయ్య గౌడ్, గడ్డమీది బిక్షపతి గౌడ్, దూది వెంకటాపురం గౌడ సంఘం అధ్యక్షులు గొడిశాల వినయ్ గౌడ్, గొడిశాల కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలీ

- యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజు మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజుకి ఓపికి గాను ఎంత మంది వస్తున్నారు అని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు. అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకు అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి మెడిసిన్ బయటికి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత నెల, ఈ నెలలో ఎన్ని ఈ డిడి లు ఎన్ని అని అడిగారు. ఈ ఆసుపత్రి లో ఎన్ని ప్రసవాలు జరిగాయని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నుండి మన జిల్లా ఆసుపత్రికి ఎన్ని కేసులు డెలివరీకి పంపించారని అడిగి అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ అయినా గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్స్, సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారు , వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ చాలా బాగా చూసుకున్నారు అని ఎలాంటి ఇబ్బంది జరగలేదని, ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా డెలివరీ చేశారని, వాక్సిన్ కూడా వెంటనే వేశారని తెలిపారు. ఆసుపత్రికి మళ్లీ ఒకసారి వచ్చి చెకప్ చేయించుకోమని కాల్ కూడా చేశారని కుటుంబ సభ్యులు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ ఎక్సావేటర్ మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి

- ఫ్రైట్ మెయింటెనెన్స్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలి
- రైల్వే డిఆర్ఎం కోరిన... ఎమ్మెల్యే మురళీ నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 1:** మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో మౌళిక వసతులు,రైల్వే వర్క్ షాపుతో పాటు గ్రాండ్ ట్రంక్ ,ఏపీ, తమిళనాడు ,వందే భారత్,ఎల్ టిటి ,గరీబ్ రధ్ ఎక్స్ ప్రెస్ లను అపాలని,మహబూబాబాద్ నియోజకవర్గంలోనే ఫ్రైట్ మెయింటెనెన్స్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మురళీ నాయక్ కోరారు. నియోజకవర్గ పరిధిలోని రైల్వే స్టేషన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రైల్వే డిఆర్ఎమ్ గోపాలకృష్ణన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం డిఆర్ఏం గోపాల కృష్ణన్ తో కలిసి ఎమ్మెల్యే మురళి నాయక్ రైల్వే స్టేషన్ను పరిశీలించారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో నెంబర్ ప్లాట్ఫాం నిర్మాణం తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ ప్లాట్ఫాం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లేడు చౌదరిగుడ రెడ్ హిల్స్ వెంచర్ బాధితుల ఆందోళన


- అధికారులారా ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వండి
- మాకు అన్యాయం చేయొద్దు
- షాద్ నగర్‌లో బాధితుల ధర్నా






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు01:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ జిల్లేడు చౌదరి గూడెం మండలం లాల్ పహాడ్ వద్ద గత 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రెడ్ హిల్స్ వెంచర్ పై అధికారులు విధించిన స్టేతస్కో నిర్ణయం సముచితం కాదని వెంటనే నిబంధనను ఎత్తివేసి పేదలు కొనుక్కున్న ఇళ్ల స్థలాలకు అనుమతి ఇవ్వాలని రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం షాద్ నగర్ మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు మిట్టె బాలరాజ్ వీరయ్య రమేష్ జంగమ్మ మల్లమ్మ వీరమని కృష్ణయ్య నర్సింలు పుష్పమ్మ గోపాల్ చంద్రశేఖర్ మహేందర్ వెంకటేష్ తదితరులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. 12 ఏళ్ల క్రితం రెడ్ హిల్స్ వెంచర్ ద్వారా ప్లాట్లను కొన్నామని అయితే కొంతమంది దీనిపై దౌర్జన్యం చేసి తమకు ఇండ్ల స్థలాల్లో నిర్మాణాలు జరగకుండా అన్ని విధాలు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. గతంలో తమ స్థలాలను యంత్రాల ద్వారా చదును చేయించారని అప్పట్లో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా కేసులు కూడా కొంతమంది పై నమోదయ్యాయని తెలిపారు. అయితే గతంలో మూడు పర్యాయాలు కోర్టులో ప్రతివాదులు కేసులు వేసినప్పటికీ అవి వీగిపోయాయని మళ్లీ మరో కేసు వేసి కాలయాపన చేస్తున్నారని దాని అడ్డంగా పెట్టుకుని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) ఏకపక్షంగా ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా స్టేటస్కో విధించారని ఆరోపించారు. పద్మారం ప్రాంతంలో డ్యాం నిర్మాణం జరిగితే తమ ఇల్లు మునుగుతాయని అప్పట్లో భూములు అన్ని అపో సపోజ్ చేసి లాల్పహాడ్ వద్ద రెడ్ హిల్స్ వెంచర్లో ఇండ్ల స్థలాలు కొన్నామని పేర్కొన్నారు. ఇప్పుడు దీనిని వివాదం చేసి అధికారులు తమాషా చూస్తున్నారని పేర్కొన్నారు. గతంలో వినాయకుడు తమ ఇండ్ల స్థలాల హద్దులను చెరిపేసి ఆజమాయిషి చలయించారని ప్రస్తుతం వారే ఇదంతా కుట నడుపుతున్నారని అధికారులు వారి మాటలు పట్టించుకోని తమకు ఇండ్ల నిర్మాణాలు చేసుకోకుండా నిబంధనలు విధించారని వెంటనే ఈ నిబంధనలను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

# తూర్పు గూడెంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి, సత్యనారాయణ స్వామి వ్రతాలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామం లోని అతి ప్రాచీన ఆలయం శ్రీ పార్వతి రాజరాజేశ్వరి దేవాలయంలో శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆశీస్సులతో లక్ష్మీవారం (శుక్రవారం)రోజున సామూహిక వరలక్ష్మీ వ్రతములు , సత్యనారాయణ స్వామి వ్రతములు ఆలయ అర్చకులు సూర్యం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందనలతో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ ధార్మిక పరిషత్ అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మరియు భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పూజ కార్యక్రమాలు అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ మెజర్స్ స్వీట్స్ మొరంశెట్టి శ్రీనివాస్ నాగరాణి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . వ్రతాలు అంగరంగ వైభవంగా జరగడం సంతోషకరమని హాజరైన భక్తులు ఆనందం వెలిబుచ్చారు.

# ఓకే భవనంలో మూడు హాస్టళ్లా ..?

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్
- బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 01:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అలాగే ఒకటే భవనంలో మూడు హాస్టల్స్ నడుస్తా ఉన్నాయి దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు ప్రభుత్వం వేరు వేరు హాస్టల్ భవనాలు కేటాయించి వసతుల ను కల్పించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థుల భద్రత కోసం వాచ్మెన్లను నియమించాలని కోరారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థుల ద్వారా ఎస్ఎఫ్ఐ నాయకులు తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులకు గత ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని వాళ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, హరీష్, సుఫన్, అయాన్, అనస్, తదితరులు పాల్గొన్నారు.



# బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెసులో చేరికల పర్వం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి దీప్తి హోటల్ నందు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సమక్షంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిలో మోతి తిరుపతి తోపాటుగా పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. చేరిన వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియోజకవర్గంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెసు లో చేరుతున్నట్లు అన్నారు.

# ఎస్ఐ తేజంరెడ్డికి వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్ ఘన సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూతన ఎస్ఐగా యం తేజం రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మండలంలో పనిచేసిన ఎస్ఐ సైదులు హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్కు బదిలీ పై వెళ్ళారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తేజం రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు శాంతిభద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని అన్నారు. మండలంలో అక్రమ మద్యం, గంజాయి, మాధకద్రవ్యాల వినియోగంపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, అక్రమ ఇసుక తరలించే వారిపై చర్యలు ఉంటాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైన చర్యలు తీసుకుంటానని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య వెంకటేష్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అ.ఆ.లు రాకపోయినా జర్నలిస్టులం అంటున్నారు: సీఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు01:** ప్రస్తుతం పత్రికా సంస్థలు విశ్వసనీయతను కోల్పోయే పరిస్థితి తలెత్తుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవంలో మాట్లాడుతూ 'ఈ రోజుల్లో రాజకీయ పార్టీల పత్రికలు తమ సంపాదనను కాపాడుకోవడానికి, తప్పులను కప్పిపుచ్చుకునేందుకు పనిచేస్తున్నాయి. జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతోంది. అ.ఆ.లు, ఏ బి సి డిలు రాని వారు కూడా సోషల్ మీడియా జర్నలిస్టులమంటూ తిరుగుతున్నారు' అని వ్యాఖ్యానించారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని ప్రజాభవన్‌లో ఫిర్యాదు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం హైదరాబాద్ ప్రజా భవన్లో మాజీ మంత్రి చిన్నారెడ్డికి తెలంగాణ మలిదశ ఉద్యమకారులు టియు జేఏసీ నాయకులు సంగిశెట్టి క్రిస్టఫర్, ఈతాప మల్లేశం, గడ్డమీది పరశురాములు, మెమోరాం డం సమర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అనేకమంది అమరులయ్యారని మరికొంతమంది కేసుల పాలయ్యారని వారిని గుర్తించడానికి వెంటనే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని వారు అన్నారు.

## భారత్ క్రికెట్ ప్లేయర్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌ని కలిసిన కళాకారులు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు01:** ప్రముఖ భారత్ క్రికెట్ ప్లేయర్ మాజీ కెప్టెన్ శ్రీ కపిల్ దేవ్ ని షాద్ నగర్ పట్టణానికి చెందిన కళాకారులు శ్రీ సురేందర్ మాస్టర్ కలిసిన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## గవర్నర్ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ స్వీకరించనున్న జిల్లా కలెక్టర్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 1:** 2024 ,జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం లో భాగంగా 1: మొదటి త్రైమాసికంలో ఏ ఎం సి కోసం నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీల శాతం 100% 2: బ్లాక్‌లో లక్ష్యంగా ఉన్న జనాభాతో పోలిస్తే డయాబెటిస్ కోసం పరీక్షించబడిన వ్యక్తుల శాతం 100% 3: బ్లాక్‌లో లక్ష్యంగా ఉన్న జనాభాతో పోలిస్తే రక్తపోటు కోసం పరీక్షించబడిన వ్యక్తుల శాతం 100%4: ఐసిడిఎస్ కార్యక్రమం కింద క్రమం తప్పకుండా అనుబంధ పోషకాహారం తీసుకుంటున్న గర్భిణీ స్త్రీల శాతం, ఆరోగ్య కార్డుల శాతం 6: బ్లాక్ మొత్తం ఎస్ హెచ్ జి లకు వ్యతిరేకంగా రివాల్వింగ్ ఫండ్ పొందిన ఎస్ హెచ్ జి ల శాతం, అగ్రికల్చర్ థీమ్స్, సోషల్ డెవలప్మెంట్ థీమ్స్ లలో జిల్లాలోని గంగారం మండలం ఆరు పారామీటర్లలో ఉత్తమ ప్రతిభ కనబరచి 5 సంతృప్తమైన సూచికలను సాదించినందులకు గాను రాష్ట్ర స్థాయిలో నీతి ఆయోగ్ సంస్థ సిల్వర్ మెడల్ ప్రకటించింది, అందుకుగాను తెలంగాణ గవర్నర్ అధ్యక్షతన సంపూర్ణ అభియాన్ సమ్మన్ సమరోహ్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఆగష్టు 2 వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ లోని ప్రజా దర్బార్ హాల్ లో జరుగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని అట్టి అవార్డును స్వీకరిస్తారు.

## పర్యావరణ పరిరక్షణ ముస్లిం మండలం కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా మైనుద్దీన్, కార్యదర్శిగా అమీర్ పాషా**



**తొలి అక్షరం/నర్సింహులపేట. ఆగష్టు. 01:** నర్సింహులపేట మండలంలోని మస్ జిదే మహబూబియా (మసీదు)లో శుక్రవారం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముస్లిం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి మైనుద్దీన్ (నర్సింహులపేట) ఉపాధ్యక్షులుగా ఎండి మున్వర్ (నర్సింహులపేట) కార్యదర్శిగా ఎండి అమీర్ పాషా (కొమ్ములవంచ) కోశాధికారిగా ఎస్కే హసీనా వైఫ్ ఆఫ్ నయీమ్ పాషా (నర్సింహులపేట) గౌరవ సలహాదారుగా నయీముద్దీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోనైనది. ఎన్నిక అనంతరం మండల ముస్లిం సోదరులు అందరూ కలిసి ర్యాలీ గా మసీదు నుండి బయలుదేరి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు హం సబ్ ఏక్ హై అంటూ నినాదాలు చేస్తూ వెళ్ళి తహసీల్దార్‌ను కలిసి ఎన్నిక పత్రం అందజేసిముస్లిం కులస్థులకుఅన్నివిధాలుగాసహకరించాలని కోరారు.

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**● యాట పోతూ, పట్టుబట్టలను లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటనలో బాగంగా తిమ్మాపూరం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్పసన్ బీర్ల అనిత ఐలయ్య నేతృత్వంలో అందచేసిన మంచినీటి శుద్ధీయంత్రాన్ని అందచేయడంతో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం రోజు మంచినీటి శుద్ధికరణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని వేముల అరుణ ఉపేందర్ యొక్క ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని వారికి పట్టు బట్టలు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం యాట పోతును అందజేశారు. గృహప్రవేశం చేసి ప్రత్యేక పూజా నిర్వహించారు. ఆ తర్వాత ఇల్లును సందర్శించి వంటగదిలో పాలు పొంగించారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్నిఏళ్లుగా ఇల్లు కట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రావడంతో చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీర్ల ఐలయ్యకి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు



కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సుదర్శన్ రెడ్డి భార్య కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకురాలు తుమ్మల అంజమ్మ ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి తనవంతుగా అందించవలసిన సహాకారాన్ని అందిస్తానని కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండలానీ మనుషులకు కష్టసుఖాలు వస్తుంటాయి పోతుంటాయి అని ఆధైర్యపడవద్దనీ అండగా ఉంటామని తెలిపారు. ధైర్యాన్ని అందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్,ఎంపిడిఓ జె రాములు నాయక్, తహసీల్దార్ వి లావణ్య,హౌసింగ్ డిఈ,సిఐ ఎస్ లింగయ్య, మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా, తాజామాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, తాజామాజీ సర్పంచ్లు జన్నాయికోడే నగేష్,కొమిరెల్లి రాంరెడ్డి,తాజామాజీ ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్, పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పోతగానీ మల్లేష్ గౌడ్,హౌసింగ్ ఏఈ, తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి చిప్పలపల్లి జనరంజన్, నాయకులు కందడి అనంతరెడ్డి, కట్టేకోల హనుమంత్ గౌడ్, దొంతరబోయిన భాస్కర్, కొన్న కిష్టయ్య యాదవ్, కొన్న అంజయ్య యాదవ్, గొడ్డటి ఎల్లయ్య యాదవ్, తోలుపునూరి రాజయ్య గౌడ్,కొమిరెల్లి నరెందర్ రెడ్డి,నోముల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ కొన్న లక్ష్మమ్మ కిష్టయ్య యాదవ్,కొన్న పావని మల్లేశం యాదవ్,నోముల జైపాల్ రెడ్డి,కౌకుంట్ల మధుసుదన్ రెడ్డి, నోముల సరిత,వాకిటి లత, తుమ్మల సుదర్శన్ రెడ్డి,తుమ్మల భాస్కర్ రెడ్డి,వేముల అరుణ, వేముల ఉపేందర్, బట్టు నర్సయ్య, లక్ష్మమ్మ,తోటకూరి రామయ్య యాదవ్, తోటకూరి మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూలు కులాల రైతులకు ఉద్యాన పంటల సాగు పండ్ల మొక్కల పంపిణీ

**● జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల ఆధ్వర్యంలో ఐసిఏఆర్- ఐఐఎంఆర్ షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో ఉద్యాన రైతులకు ట్రైనింగ్, పండ్ల మొక్కల పంపిణీ**

**తొలి అక్షరం/మహబూబాబాద్ ఆగస్టు 1:** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని జె.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల ఆధ్వర్యంలో మల్యాలలో షెడ్యూల్డ్ కులాల రైతులకు "షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో" ఉద్యాన పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం మరియు పండ్ల మొక్కల వితరణ కార్యక్రమం నిర్వహించబడింది. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం సూత్రీకరించిన " మిరపలో నల్ల తామర పురుగుల సమగ్ర యాజమాన్యం" పై కర పత్రికను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేయాలని, ఎరువుల వాడకం తగ్గించి, సహజ వ్యవసాయాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని, క్రమం తప్పకుండా రైతు వేదికలలో ప్రసారం చేస్తున్న శాస్త్రవేత్తల సలహాలను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని తెలియజేశారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు, కోకో సాగు అవకాశాలు, ఆయిల్ పామ్ పంట సాగుతో వచ్చే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఇస్తున్న ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. జేవిఆర్ ఉద్యాన



పరిశోధన స్థానం శాస్త్రవేత్త, అధిపతి కత్తుల నాగరాజు వర్షాకాలం సాగుకు అనువైన అధిక దిగుబడి నిచ్చే కూరగాయ రకాల గురించి వివరిస్తూ, రైతులు మిరప తోటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు.కొత్త మామిడి తోటల ఏర్పాటులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. కె.వి. కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ క్రాంతి కుమార్ ఉద్యాన పంటలలో ఎరువుల యాజమాన్యం, మట్టి పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు సూచనలు చేశారు. పంట కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకూడదని, భూసారం కాపాడుకోవాలని తెలియజేశారు.శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మిరపను ఆశించే తెగుళ్లు కీటకాల సమగ్ర నివారణ గురించి రైతులకు వివరించారు. యూనివర్సిటీ సూత్రీకరించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంబిస్తే మిరపలో చీడపీడలను సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలియజేశారు. కె వి కే శాస్త్రవేత్త సుహాసిని మాట్లాడుతూ మామిడి, ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేసే విధానాన్ని కూలంకషంగా రైతులకు వివరించారు. అనంతరం మల్యాల ఉద్యాన కళాశాల



టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ పరమేశ్వర్,డాక్టర్ అశోక్ పండ్లు, కూరగాయలలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించిన పలువురు రైతులను శాస్త్రవేత్తలు అధికారులు సన్మానిస్తూ, రైతులందరికీ వీరు ఆదర్శప్రాయం అని కొనియాడారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం హాజరైన రైతులందరికీ మామిడి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా వ్యవసాయ మరియు ఉద్యాన అధికారులు, హెచ్.ఆర్.ఎస్. శాస్త్రవేత్తలు, కె.వి.కె శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల విద్యపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



**● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్.... లెనిన్ వత్సల్ టోప్పో**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 1:** శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో చిన్నగూడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి



సిబ్బందితో సమావేశం నిర్వహించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి, వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులు నైనా ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు.ప్రభుత్వం పేదలకు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. పి.హెచ్.సి ప్రతి పాటశాల, హాస్టళ్ళ లోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అలెర్ట్ గా ఉండాలని అన్నారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని,అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి పరిశుభ్రమమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్పిటల్,పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని, సూచించారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు.

# ఆగష్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు

### ● ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే త్రాగించాలి: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్..



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 1:** ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలస్ట్రామ్ అంటారని ఇందులో ప్రోటీన్లు, మరియు రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని, వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి అమృతంతో సమానమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ తెలిపారు.ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని. అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయని అంతేకాక, కామెర్లు, మరియు విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని తెలిపారు. 6 నెలలదాకా తల్లిపాలివ్వటం అత్యంత ప్రయోజనకరం 1. తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన మరియు పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కనే' శక్తి ఎక్కువగా వుంటుంది. 2. తల్లి పాలు తేలికగా అరుగుతాయి. ఇవి శుభ్రంగా మరియు ఎటువంటి క్రిములు లేకుండా వుంటాయి.. 3. తల్లిపాలు పిల్లని శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా మరియు చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయి. 4. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతాయి. 5. బిడ్డకు పాలు త్రాగించే తల్లికి మనసులో తృప్తితో బాటు, నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుంది. పాలిచ్చినంత కాలం మర్చి గడ్డం రాకుండా గడ్డ నిరోధకంగా కూడా పని చేస్తుంది. 6. కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక మరియు శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయి. వగలూ, రాత్రీ కలిపి బిడ్డకు కనీసం 8-10 సార్లు పాలివ్వాలి. వయస్సు 0 నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఆహారం వద్దు 7 నుండి 8 నెలలు తల్లిపాలు మరియు 3 సార్లు పై ఆహారం 9 నుండి 11 నెలలు, తల్లిపాలు ం 4 సార్లుపై ఆహారం బిడ్డ పుట్టిన గంటలోగా తల్లిపాలు త్రాగించాలి దీనివల్ల పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయి.కాన్పుకాగానే వచ్చే మొదటి చిక్కని, పసుపు రంగులో ఉండే ముగ్ధపాలు బిడ్డకు తప్పిన త్రాగించాలి. సంపూర్ణ పోషకవిలువలతో కూడిన ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.తల్లికి లేదా బిడ్డకూ ఒకవేళ ఒంట్లో బాగా లేకపోయిన' బిడ్డకు పాలివ్వడం మానవద్దు బిడ్డను ఒకవేళ విరేచనాలు అవుతున్నా తప్పకుండా తల్లిపాలే ఇవ్వాలి. తల్లి ఎప్పుడూ తగినంత సంతులిత ఆహారం తీసుకుంటూ ఉండాలి.పంచదార నీళ్ళు తేనె, ఆవుపాలు లేదా మేకపాలు, వన, గోమూత్రం బిడ్డకు పట్టవద్దు.6 నెలలు పూర్తయ్యే వరకూ బిడ్డకు తల్లి పాలు తప్ప మరి ఏ ఇతర పదార్థాలు ఇవ్వవద్దు. బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టనక్కర లేదు. సీసా పాలు కూడా ఇవ్వవద్దు. బిడ్డ తల మరియు శరీరం అడ్డంగా ఉండేలా పట్టుకోవాలి. బిడ్డ తల స్తనం వైపుకి, ముక్కు చనుమొన వైపుకి ఉండాలి.బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందువల్ల బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుంది. దీని వల్ల తల్లి మరియు బిడ్డకు చక్కని అమబంధం ఏర్పడుతుంది మరియు బిడ్డకు వెచ్చదనం లభిస్తుంది.బిడ్డ నోరు తెరవగానే చనుమోనను బిడ్డ నోటికి అంధించాలి. బిడ్డ యొక్క క్రింది పెదవి, చనుమొన పూర్తిగా బిడ్డ నోటిలోకి వెళ్ళాలి.బిడ్డకు రెండు స్తనాల నుంచి పాలు త్రాగించాలి ఒక స్తనంలో పాలు బిడ్డ పూర్తిగా త్రాగటానికి దాదాపు 20 నిముషాలు పడుతుంది. 7. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండటం ద్వారా తెలుస్తుంది. అందువల్ల, పాలిచ్చిన ప్రతిసారి, తల్లికి మనసులో తృప్తిగా ఉంటుంది. ఇది మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని తెలిపారు.

# నేరుగా వరి సాగుతో అధిక లాభాలు: కేవీకే శాస్త్రవేత్త జె.విజయ్ సూచనలు






**తొలి అక్షరం/హుజురాబాద్,ఆగస్టు 1:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరి సాగు చేసే రైతులకు నేరుగా విత్తే పద్ధతి లాభదాయకమని కరీంనగర్ కేవీకే వ్యవసాయ విభాగ శాస్త్రవేత్త జె.విజయ్ సూచించారు. నారు పోసే సమయం ముగిసినందున, ఆగస్టు మొదటి వారం వరకు ఈ పద్ధతిలో వరిని సాగు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. **నేరుగా విత్తే పద్ధతులు, సాగు మెళకువలు** వరిని నేరుగా పొలంలో బురద పదనులో వెదజల్లడం లేదా డ్రమ్ సీడర్ పద్ధతిలో విత్తుకోవచ్చని శాస్త్రవేత్త వివరించారు. ఈ పద్ధతులకు స్వల్పకాలిక వరి రకాలు (120-125 రోజులు) ఎంచుకోవడం ఉత్తమమని చెప్పారు. తెలంగాణ సోన, కూనారం రైస్-2, డబ్ల్యూజీఎల్-962 వంటి సన్న గింజ రకాలుబీ జగిత్యాల రైస్-1, కూనారం సన్నాలు, ఎంటీయూ-1010 వంటి దొడ్డు గింజ రకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సాగు మెళకువల గురించి వివరిస్తూ, నాటు పద్ధతి మాదిరిగానే పొలాన్ని దమ్ము చేసి, ఎత్తుపల్లాలు లేకుండా సమం చేసుకోవాలని సూచించారు. వెదజల్లే పద్ధతికి ఎకరాకు 8-10 కిలోల విత్తనం, డ్రమ్ సీడర్ పద్ధతికి 10-15 కిలోల విత్తనం అవసరమని చెప్పారు. విత్తనాలను 12 గంటలు నానబెట్టి, 24 గంటలు మండె కట్టి మొలకెత్తిన తర్వాతే పొలంలో వెదజల్లాలని అన్నారు. డ్రమ్ సీడర్ ఉపయోగించేటప్పుడు, వరుసల మధ్య 20 సెం.మీ దూరం, ప్రతి 16 వరుసలకు ఒక కాలిబాట ఉండేలా చూసుకోవాలని తెలిపారు. **నీటి యాజమాన్యం మరియు ఇతర సూచనలు** విత్తనం వేసే సమయంలో పొలంలో నీరు లేకుండా కేవలం బురదగా మాత్రమే ఉంచి, మొలక దశలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని శాస్త్రవేత్త పేర్కొన్నారు. ఆ తర్వాత 2-3 సెం.మీ నీరు ఉంచితే సరిపోతుందని, పైరు పొట్ట దశ నుండి కోత వరకు నాటు వరి మాదిరిగా నీటి యాజమాన్యం చేపట్టవచ్చని సూచించారు. వర్షాలు ఆగిన తర్వాతే విత్తుకోవడం మంచిదని తెలిపారు. ఎరువులు, కలుపు మందుల గురించి మాట్లాడుతూ, నాటు వరి మాదిరిగానే సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులు వేయాలని, మొదటి దఫా నత్రజనిని విత్తిన 15 రోజుల తర్వాత వేయాలని చెప్పారు. కలుపు నివారణకు విత్తిన 3 లేదా 4వ రోజు పైరజో సల్ఫో ఇథైల్ (80-100 గ్రాములు) లేదా ఇతర సిఫార్సు చేసిన కలుపు మందులను పిచికారీ చేయాలని సూచించారు. **ఈ పద్ధతి వల్ల లాభాలు** నేరుగా వరి విత్తడం వల్ల సాధారణ పద్ధతి కంటే 10-15 శాతం అధిక దిగుబడి సాధించవచ్చని శాస్త్రవేత్త జె.విజ య్ తెలిపారు. నారు పెంపకం లేకపోవడం, తక్కువ విత్తనం అవసరం వల్ల ఎకరాకు రూ.6-8 వేలు ఖర్చు ఆదా అవుతుందని చెప్పారు. దీంతోపాటు పంట కాలం 7-10 రోజులు తగ్గి, కూలీల కొరత సమస్య కూడా ఉండదని వివరించారు. **డ్రమ్ సీడర్లు అందుబాటులో** హుజురాబాద్‌లోని రైతులు డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగు చేయాలనుకుంటే, హుజురాబాద్ రైతు వేదికలో అద్దె రూపంలో యంత్రాలుఅందుబాటులో ఉన్నాయని ఏఈఓ నిఖిల్ కుమార్ తెలిపారు.

# జిల్లాలో నూతన పరిశ్రమలకు కావాల్సిన అనుమతులను త్వరిత గతిన మంజూరు చేయాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు 01:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లాలో నూతన పరిశ్రమలకు కావాల్సిన అనుమతులను త్వరిత గతిన మంజూరు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన యూనిట్లకు వచ్చిన దరఖాస్తులు, పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన అనుమతులు, ఆయా శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. టీ ప్రైడ్ పథకం కింద ఆరు యూనిట్లకు సబ్సిడీ మంజూరైందని జీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమలకు కావాల్సిన చట్ట పరమైన అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పీఎం విశ్వకర్మ పథకం దరఖాస్తులను త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం గురించి వివిధ కులవృత్తుదారులకు, యువతకు అవగాహన కల్పించి పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ గురించి నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించి ఉపాధి అవకాశాలు పొందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అధికారులు సమన్వయం తో అనుమతులు మంజూరు చేయాలన్నారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపన పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారుఈ సమావేశంలో డిఆర్ఓ వైవి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, రవాణా శాఖ ఎంవీఐ వేణుగోపాల్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సునీత, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, డిటిడిఓ ప్రేమకళ, టీజీఐఐసీ మేనేజర్ మహేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, కుడా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వివాహ విందులో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ డిసిసిబి చైర్మన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 01:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన సోలిపురం ముత్యం రెడ్డి కుమారుడి వివాహ విందు వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లను సన్మానించిన సుడా చైర్మన్...

### - ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తామన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**తొలి అక్షరం/కరీంనగర్,ఆగస్టు01:** మంచిర్యాల చౌరస్తా లోని లోకల్ ఆటో స్టాండ్ అసోసియేషన్ దండి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి డ్రైవర్లకు తినిపించి ప్రయాణీకులకు అనుకూలంగా మెలిగి ఉత్తమ ఆటో డ్రైవర్లుగా పేరు తెచ్చుకున్న కె అంజయ్య,కె మల్లేశం,శేఖర్ లను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జితేందర్, మహేష్, సుదర్శన్, పరశురాం, శ్రీనివాస్, రాజేశంలు పాల్గొన్నారు.

## సీటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా అబ్దుల్ బారి, అష్రాఫ్ జన్మదిన వేడుకలు..




**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, ఆగస్టు 01:** ఈ రోజు సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్యూరిటీ మొహమ్మద్ అబ్దుల్ బారి మరియు ఎండి అష్రాఫ్ జన్మదినము సందర్భంగా సీటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మెహరాజ్, షాహిన్న, బషీర్, కవిత, అస్తపురం తిరుమల, ఇమ్రాన్, యూనా, మాసుమ్ ఖాన్, తిరుపతి, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం: మేడిపల్లి సత్యం




**తొలి అక్షరం/గంగాధర, ఆగస్టు 1:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం మృతి చెందగా వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుం టామని హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం (50000/-) యాభైవేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యుల కు అందజేసిన చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం.

# నేషనల్ అవార్డ్స్ బెస్ట్ మూవీగా భగవంత్ కేసరి,,

## సుకుమార్ కూతురికి అవార్డు..









ప్రతిష్టాత్మకమైన 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2023 సంవత్సరానికి జాతీయ చలనచిత్ర అవార్డులను జ్యూరీ హెడ్ , నిర్మాత అశుతోష్ గోవారికర్ ప్రకటించారు. అయితే ఈసారి టాలీవుడ్ సినిమాలకు పంట పండిందనే చెప్పాలి. వివిధ కేటగిరీల్లో తెలుగు చిత్రాలు సత్తా చాటి పురస్కారాలు దక్కించుకున్నాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం. భగవంత్ కేసరి భళా! ఈసారి కేంద్రం ప్రకటించిన నేషనల్ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి నిలిచింది. టాలీవుడ్ నటసింహం బాలకృష్ణ లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించారు. శ్రీలీల, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్ సహా పలువురు కీలక పాత్రలు పోషించారు. సన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. హను-మాన్ కు రెండు అవార్డులు యంగ్ హీరో తేజ సజ్జా, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో రూపొందిన హను- మాన్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా రేంజ్ లో సత్తా చాటిన ఆ సినిమాకు ఇప్పుడు రెండు క్యాటగిరీల్లో నేషనల్ అవార్డులు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ), ఉత్తమ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో హను-మాన్ కు అవార్డులు వరించాయి. ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను.. ఆ తర్వాత ఉత్తమ గేయ రచయితగా టాలీవుడ్ లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ కు జాతీయ చలనచిత్ర అవార్డు దక్కింది. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను పురస్కారానికి ఎంపికయ్యారు. వేణు యెల్దండి దర్శకత్వం వహించిన బలగం మూవీలోని ఆ పాట.. అందరి హృదయాలను తాకింది. సాంగ్ లోని ప్రతీ ఒక్క లిరిక్ కూడా అద్భుతంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బేబీ సాయి రాజేష్ కు అవార్డు.. యంగ్ హీరో హీరోయిన్లు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య లీడ్ రోల్స్ లో నటించిన బేబీ మూవీ.. చిన్న సినిమాగా విడుదలై భారీ విజయం సాధించింది. గతంలో పలు అవార్డులు కూడా అందుకుంది. ఇప్పుడు జాతీయ పురస్కారాల్లో రెండు అవార్డులు దక్కాయి. ఉత్తమ స్క్రీన్‌ప్లేకి గాను దర్శకుడు సాయి రాజేశ్ ను జాతీయ అవార్డు వరించింది. ప్రేమిస్తున్నా సాంగ్ కు గాను పీవీఎన్ ఎస్ రోహిత్ కూడా బెస్ట్ సింగర్ గా అవార్డు సాధించారు. సుకుమార్ కూతురికి కూడా.. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కుమార్తెకు ఉత్తమ బాల నటిగా అవార్డు వరించింది. గాంధీ తాత చెట్టులో యాక్టింగ్ కు గాను సుకృతి వేణి అవార్డును సాధించింది. బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఆ సినిమాకు పద్మావతి మల్లాది దర్శకత్వం వహించారు. తన నటనతో ఆకట్టుకున్న సుకృతి అవార్డుకు ఎంపికయ్యారు.

---

## అజయ్‌గా యోగి ఆదిత్యనాథ్ బయోపిక్

### చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరణ




ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటు-డు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శు క్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది. అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటు-లో ఉన్నప్పుడు ఎటు-వంటి అభ్యంతరాలు రాలేదు. మరి అదే నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాకు ఎందుకు అభ్యంతరాలు వస్తాయి.. సెన్సార్ ఎందుకు నిరకరించారో చెప్పాలంటూ సెన్సార్ బోర్టును హైకోర్టు ఆదేశించింది. సినిమాకు సెన్సార్ ఆలస్యం చేయడానికి గల కారణాలను వివరించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై స్పందించిన బోర్డు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.

## ఆసక్తికరంగా వచ్చినవ వాడు గౌతమ్ టీజర్

యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటివలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ఎ గణేష్, కీలక పాత్రలు పోహిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.





## రామ్ సినిమాకు కలిసి వచ్చే భాగ్యం..?



విజయ్ దేవరకొండ కింగ్ డమ్ వచ్చింది. అందులో భాగ్య శ్రీ రోల్ పై ఫ్యాన్స్ అసంతృప్తి తెలిసిందే. కనీసం ఆ సాంగ్ ఉంచినా బాగుండేదని ఫీల్ అవుతున్నారు. కింగ్ డమ్ లో సినిమా ఫ్లో మిస్ చేస్తుందని ఆ సాంగ్ కూడా లేపేశారు మేకర్స్. విజయ్, భాగ్య శ్రీ కెమిస్ట్రీ వర్క్ అవుట్ కాలేదు. ఐతే ఈ సినిమాపై హోప్స్ పెట్టుకున్న భాగ్య శ్రీకి పెద్ద షాక్ తగిలింది. కింగ్ డం యావరేజ్ టాక్ తో అలా అలా వెళు _ంది. హిట్టు పడితే ఏకంగా స్టార్ రేంజ్.. ఐతే ఈ సినిమాపై భాగ్య శ్రీ బోర్స్ చాలా ఎక్కువ అంచనాలే పెట్టుకుంది. ఇంకేముంది ఇది హిట్టు పడితే ఏకంగా స్టార్ రేంజ్ కి వెళ్లొచ్చు అనుకుంది. కానీ అమ్మడు అనుకున్నది ఒకటైతే జరిగింది మరొకటి. కింగ్ డమ్ రిజల్ట్ తేలింది. ఇక రామ్ సినిమా ఒకటి ఉంది. ఐతే రామ్ సినిమాలో మాత్రం భాగ్య శ్రీకి మంచి పాత్ర దక్కిందని తెలుస్తుంది. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో భాగ్య శ్రీ రాం లవర్ గా నటిస్తుంది. సినిమాలో ఆమె పాత్ర చాలా కీలకం అవుతుంది. సినిమాలో రామ్, భాగ్య శ్రీ జోడీ కూడా ఆకట్టుకుంటుందని అంటున్నారు. ఈ సినిమాతో భాగ్య శ్రీ కచ్చితంగా ఆడియన్స్ కి రీచ్ అవుతుందని అంటున్నారు. భాగ్య శ్రీ బోర్స్ కింగ్ డమ్ డిజప్పాయింట్ చేసినా రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా మాత్రం నిలబెడుతుందని అంటున్నారు. అది తెలియాలంటే మాత్రం రామ్ సినిమా వచ్చే దాకా వెయిట్ చేయాలి. రాం ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా నుంచి నువ్వుంటె చాలే సాంగ్ వచ్చింది. ఆ సాంగ్ రామ్ రాశాడని తెలిసిందే. మరి భాగ్య శ్రీ కెరీర్ కి రామ్ సినిమా ఏమేరకు హెల్ప్ అవుతుందో చూడాలి. రామ్ మాత్రం ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. రామ్ ఈ సినిమాలో యంగ్ లుక్స్ తో అదరగొట్టబోతున్నాడని తెలుస్తుంది. డబుల్ ఇస్మార్ట్ మీద భారీ హోప్స్ పెట్టుకున్న రామ్ ఆ మూవీ ఇచ్చిన షాక్ నుంచి కోలుకుని ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా చేశాడు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా మహేష్ బాబు పి డైరెక్ట్ చేస్తున్నాడు. సినిమా రిలీజ్ ఎప్పుడన్నది ఇంకా క్లారిటీ రాలేదు కానీ రామ్ ఫ్యాన్స్ మాత్రం ఈ మూవీ పై మంచి అంచనాలు పెట్టుకున్నారు.

## మహావతార్ నరసింహకు జనం నీరాజనం




పౌరాణిక పాత్రలకు తిరుగులేదని మరోసారి నిరూపించింది 'మహావతార్ నరసింహ' అనే సినిమా. నిజానికి, ఈ సినిమాని హోంబాలే ప్రొడక్షన్స్ వాళ్ళు రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చేవరకు అసలు ఈ సినిమా ఒకటి ఉందని కూడా ఆడియన్స్‌కి తెలియదు. హోంబాలే ఫ్యాన్ ఇండియా లెవెల్‌లో సినిమాని రిలీజ్ చేయడానికి రెడీ అవ్వడం, తెలుగులో గీత ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడంతో సినిమా మీద చర్చ జరిగింది. తర్వాత వచ్చిన ట్రైలర్ కూడా పెద్దగా ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించలేకపోయింది. కానీ, సినిమా చూసిన వారంతా సినిమా అద్భుతం అంటూ అబ్బురపడుతూ సోషల్ మీడియాలో మౌత్ టాక్ స్ప్రెడ్ చేయడంతో సినిమాకి ఇప్పుడు కలెక్షన్ల వర్షం కురుస్తోంది. తాజాగా, ఈ సినిమా ఇప్పటివరకు 53 కోట్ల రూపాయల కలెక్షన్లు రాబట్టినట్లుగా అధికారికంగా ప్రకటించింది సినిమా యూనిట్. ఇప్పటివరకు ఈ సినిమా 53 కోట్ల బాక్స్ ఆఫీస్ గ్రాస్ సాధించినట్లు- వెల్లడించారు. ఈ సినిమాని క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శిల్పా ధావన్ నిర్మించగా, అశ్విన్ దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సినిమాని హిందీలో అనిల్ తడానికి సంబంధించిన ఏ ఏ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూట్ చేయగా, ఒక్కొక్క భాషలో ఆయా భాషల్లో సిద్ధహస్తులైన డిస్ట్రిబ్యూటర్ల చేత రిలీజ్ చేయించారు. దీంతో సినిమా మీద అందరి దృష్టి పడడమే కాదు, సినిమా మంచి టాక్‌తో దూసుకుపోయింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తెలుగు రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి విజయ్ దేవరకొండ కింగ్డమ్ సినిమా కంటే కొన్ని చోట్ల ఈ సినిమా బుకింగ్స్‌లో డామినేట్ చేయడం గమనార్హం. దాదాపు వారం గడుస్తోంది.